# మాగ్జిమమ్ రిస్క్

అను

మెట్రోసెక్సువల్ కవిత్వము.

M. A. X. I. M. U. M R .I .S .K



అరుణ్ సాగర్

ఆంధ్రోమెడా
ప్రచురణ

అరుణ్ సాగర్

# మాగ్జిమమ్ రిస్క్

అను

మెట్రోసెక్సువల్ కవిత్వం.

ఒక ఆంధ్రోమెడా ప్రచురణ

**maximum**risk

An Anthology of
Metro Sexual Poetry

by arun sagar

pages 99

first published in april 2005

copyright @ author

e mail: arunsagart@rediffmail.com

for copies:
ms prasanna,
32, siddardh nagar (north),
hyderabad - 500 038.
tel 040-23801921, (c)98495 54504
all branches of
prajashakthi, visalandhra
and other major book houses.

it's an andromeda publication

price rs.50/-, us $ 10/-

printed and processed
at navya printers,
himayat nagar, hyderabad.

cover design: lepakshi

layout : siva datta

**about cover photo**: hollywood actress sheryl lee posed for peta's anti zoo campaign. it took 15 hours to paint her body. photographed by robert sabree. courtesy: peta (people for ethical treatment of animals)

**about Back cover photo**: taken from the 1995 line of summer collection promo stills of gene paul gaulteirs' fashion designs. photo graphed by richard avedon. (recently passed away at 80 plus) female model nadja auermann. male model unknown. this photo appeared as one among the fashion feature. the magazine is from the personal collection of cartoonist mr. syammohan. courtesy the newyorker.

photographs supplemented to the content are selected and downloaded from the w.w.w. by the author.

- నన్ను ఫాసినేట్ చేసి నా కవిత్వానికి స్ఫూర్తినిచ్చిన అభిమాన కవి 'మో'కు,
- నన్నూ నా కవిత్వాన్నీ ఓ కంట కనిపెట్టే మెంటార్ కె.శ్రీనివాస్‌కు,
- నా ప్రత్యక్షరాన్నీ అభినందించే కె.యన్.వై.పతంజలి గారికీ, దేవీప్రియ గారికీ

  అండ్

  టూ రవిప్రకాష్ ఫర్ స్టాండింగ్ ఫర్ మై పొయెట్రీ అండ్ లైఫ్

ఇంకా... కవర్ పేజ్‌ని ఎంతో ఇన్‌వాల్వ్‌మెంట్‌తో డిజైన్ చేసిన లేపాక్షికీ, అక్షరమక్షరం అతిజాగ్రత్తగా కూర్చిన రాముకీ, ఈ కవితలను ప్రచురించిన ఆంధ్రజ్యోతి, వార్త, ఆంధ్రభూమి, ప్రస్థానం, ప్రజాతంత్ర, పత్రిక, ప్రజాశక్తి, విజయ విహారం సంపాదక వర్గాలకు... నన్ను ప్రోత్సహించే విమర్శించే నా అసంఖ్యాక మిత్రులకూ... మిత్రురాళ్లకూ...

కృతజ్ఞతలు

# మేట్రిక్స్

**వే**టాడరా మిత్రమా ఒక విస్మయం కోసం
శోధించేందుకు ఎప్పుడూ ఒక సత్యం మిగిలే ఉండాలి
నువు రుచిచూడని ప్రదేశమొకటి
ఎపుడొస్తావంటూ కనుగీటి ఊరిస్తుండాలి
నువ్వధిరోహించని శిఖరమొకటి
నీ స్వప్నశక్తిని సవాల్ చేస్తూనే ఉండాలిరా

గుప్పిట తెరిచావంటే పిపాస జీవించదు
ఆకాశంవైపు చూడనిదే ఆశ మొలకెత్తదు
రేపేంచేయాలో కలగనకపోతే ఈ రాతిరి నిదురరాదు
కొయిటస్ ఇంటరప్టస్!

నీకూ నాకూ మధ్య
మైక్రాన్ దూరం కూడా మిగలనపుడు
కాలమూ బై దూరమూ ఇంటూ అనురాగము
విరహ రాహిత్యముచే మోహము నశియించును
అట్టి జీవితమున రంగూ రుచీ వాసన లుప్తమగును

కుటుంబరావును కాదన్నయా
నా ప్రపంచం కడువిశాలమైనది
వ్యక్తి వికాసము సంఘజీవన పరమార్థము
నిన్ను నిన్నుగా...
ఓకే..ఓకే.. సరేలే ప్రేమించొద్దులే
వదిలేస్తే చాలు లెట్ లూజ్ ప్లీజ్ కీప్ సమ్ స్పేస్
స్వేచ్ఛయందు ప్రేమ వర్థిలును
ఇట్స్ మై లైఫ్.. ఐ వాంట్ టూ బ్రేక్ ఫ్రీ

పిల్లల్ని తప్ప కలల్ని కనలేనపుడు
ప్రాణమూ ప్రణయమూ
జీవితమూ కవిత్వమూ వ్యర్థము

స్వప్నాలను క్షణమైనా నిద్రపోనివ్వకు
ప్రేమయినా బతుకైనా
అన్వేషణ ముగిసిన తరువాత కూడా జిజ్ఞాస జీవించాలి
కథల్లో రాజకుమారుని వలే
పేదరాసి పెద్దమ్మ వద్దన్న దిక్కుకే మన ప్రయాణం

*(2000)*



# ఇప్పుడొక ప్రాయోజిత కార్యక్రమం

కప్పులూ సాసర్లూ మరియూ
కొన్ని కొడిగట్టిన పడిగట్టు పదాలు
నువ్వు ఇరవైయేళ్ల ముసలాడివా
ఫిక్షనూ డిక్షనూ డిష్యూం డిష్యూం
-పాతపాటే కరాటే

పుస్తకాలకు
ఇంకనూ
అట్టలు వేసుకునే వయసా నీది
-ఎదగడానికి పడరా తొందరా

ఆలమందల వలె ఎన్నాళ్లు
ముసలి కాఫీగ్లాసు ముందేసుకుని
-నాల్కల కొసన జనించు విప్లవం

సహవాస పంక్తులు
రాసి రంపాన పెట్టిన రాశుల్లో
కొత్త డిక్షన్‌కోసం
-సముద్రగర్భంలో అన్వేషణ

బాసూ నువ్విప్పుడు
అర్జెంటుగా
సమద్ బెహ్‌రంఘీ[1]తో మాట్లాడి
-నల్లని చేపపిల్లవై పోరా

పాతకాలపు దీర్ఘకవిత
బీడు మైదానాల్లాంటి
రూప శిల్పాల నుంచి
ఉత్తరోత్తర దిశగా
కత్తిలా దూసుకుపోవాలి

-తు జహా..జహా చలేగా

కరీనా సెరామిక్ పిరుదుల నునుపు
డేంజరస్ కర్వ్స్ ఆర్ ఎ హెడ్
స్కేటింగ్ వచ్చా నీకు
బతుకు తాజారుచి
చిక్కని కమ్మని
సాంద్రమూ సరళమూ
-ఫ్రేముల వారీగా

సందర్భమో అసందర్భ ప్రేలాపనో
నిబద్ధమో స్వబద్ధమో

స్వర్ణభస్మము రా మన కవిత
అలజడి చెందిన అక్షర సమూహము

*(2001)*

---

1. నల్లని చేపపిల్ల కథ అనే బాలల కథ రాసిన ఇరానియన్ రచయిత. ఆ కథలో ఓ నల్లని చేపపిల్ల వాగులోంచి నదిలోకి నదిలోంచి సముద్రంలోకి తిరిగి తిరిగి అనుభవ సంపన్నమై పాత నేస్తాలను కలుస్తుంది.



# సడన్ ఇంపాక్ట్

**స**మయమూ సందర్భమూ లేదు
తీరికవేళాకాదు

దిగ్భ్రమ వలె ఒక తుపాను

-గుండెనిండా పోటెత్తి

రగిలించి మండించి
ఏడ్పించి కరిగించి
తీరం దాటే క్షణంలో
వాక్యాల జడివాన

మహాకవీ!

అలవోకగా కూర్చుని
ప్రత్యేక సంచికలకి
అల్లికలూ కుట్లూ కాదురా!

కవిసమయం నిపాతం
కవిత్వం హృదయోత్పాతం

*(2000)*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1713**

* * *